చిల్లపల్లి మహిళకు సెల్యూట్

స్వయం ఉపాధిలో భాగంలో టైలరింగ్ చిల్లపల్లి గ్రామ మహిళలు

- అతివలు.. ఆర్థికామణులు
- స్వయం సమృద్ధి దిశగా అడుగులు
- మహిళా సంఘాల్లో లోన్లు తీసుకుంటూ బిజినెస్ అభివృద్ధి
- వివిధ వ్యాపారాల్లో రాణింపు
- ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో ఇటీవలే గ్రామానికి జాతీయ పురస్కారం
- దేశంలోనే రెండోస్థానం
- రాష్ట్రపతి చేతుల మీదుగా స్వీకారం

చిల్లపల్లి గ్రామం

చిల్లపల్లి మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారు. తమ చదువును, పొందిన వృత్తి నైపుణ్యాన్ని ఉపాధి వైపు మళ్లించి 'ఇంతి'ంతై వటుడింతై అన్నట్లుగా స్వయం సమృద్ధిలో దూసుకెళ్తున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు గ్రామంలో శ్రీ జ్యోతి మహిళా గ్రామైక్య సంఘంలోని 33 సొసైటీల్లో సభ్యులుగా ఉన్న 335 మంది చేయిచేయి కలిపారు. తమ సంఘాల్లో రూపాయి వడ్డీకి లోన్లు సుకుంటూ వ్యాపారాల్లో రాణిస్తూ, గ్రామాభివృద్ధిలో కీలకంగా మారగా, కేంద్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామంగా గుర్తించింది. ఇటీవల దేశంలోని 27 జీపీలకు దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు ప్రకటించగా, అందులో ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో చిల్లపల్లి పంచాయతీకి (తెలంగాణకు రెండో ర్యాంకు) ద్వితీయ స్థానం దక్కింది. గత డిసెంబర్ 11న రాష్ట్రపతి ఢిల్లీలో చేతుల మీదుగా పురస్కారంతోపాటు రూ.75లక్షల నగదు ప్రోత్సాహాన్ని అందుకున్నది.

పెద్దపల్లి, జనవరి 16 (నమస్తే తెలంగాణ): మంథని మండలం చిల్లపల్లి గ్రామ పంచాయతీలో మొత్తం 1280 జనాభా ఉంది. 637పురుషులు, 643మహిళలు ఉన్నారు. అయితే గ్రామంలోని శ్రీ జ్యోతి మహిళా గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో 33 మహిళా సంఘాలు నిర్వహిస్తుండగా, ఇందులో 335 మంది సభ్యులుగా ఉన్నారు. అయితే డబ్బును పొదుపు చేయడమే కాదు కాలానికి అనుగుణంగా పురుషులతో సమానంగా పోటీ పడి ఆర్థికాభివృద్ధి సాధించాలని ప్రణాళికలు వేసుకున్నారు. ఈ క్రమంలో స్వయంగా ఉపాధి వైపు అడుగులు వేసి విజయవంతమయ్యారు. తమ డబ్బును తమ సంఘాలలో జమ చేసుకుంటూ, అందులో నుంచే ఒక్కరూ పాయి వడ్డీకి రుణం తీసుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. గ్రామంలోనే కిరాణం, మెడికల్ షాపు, మినీ ఏటీఎం, బ్యూటీపార్లర్లు, కుట్టుమిషన్‌తో పాటు ఇలా అన్ని రంగాల్లో బిజినెస్ చేసుకుంటూ, సకాలంలో వడ్డీలు కడుతూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్నారు. ఓ వైపు స్వయం ఉపాధి కోసం వ్యాపారాలు.. మరో వైపు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందు వరుసలో నిలుస్తున్నారు. మహిళలంతా క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించుకుంటూ సలహాలు, సూచనలు అందిస్తూ పక్కాగా వాటి అమలుకు కృషి చేస్తున్నారు. ఇలా గ్రామ మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయం, విద్య పరంగా అన్ని రంగాల్లో రాణిస్తుండడంతో చిల్లపల్లి పంచాయతీకి కేంద్ర ప్రభుత్వ మహిళా మిత్ర అవార్డు దక్కింది.

ఫెషియల్ చేస్తున్న బ్యూటిషియన్ మహిళ

ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ అవార్డు

కేంద్రప్రభుత్వం అందించే జాతీయ పంచాయతీ అవార్డులు -2024లో మహిళా మిత్ర పంచాయతీ విభాగంలో తెలంగాణకు రెండో ర్యాంకు దక్కింది. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ 9 అంశాలను పరిగణలోకి తీసుకొని దేశవ్యాప్తంగా 27 గ్రామ పంచాయతీలకు దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు ప్రకటించగా, అందులో ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో చిల్లపల్లి గ్రామ పంచాయతీకి రెండో ర్యాంకు లభించింది. అవార్డుతోపాటు రూ.75లక్షల నగదు ప్రోత్సాహాన్ని ప్రకటించింది. ఈ క్రమంలో గత నెల 11న ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా కలెక్టర్ కోయ శ్రీహర్షతో పాటు ఇతర జిల్లా, మండల అధికారులు పురస్కారాన్ని అందుకున్నారు.

అవార్డు స్వీకరణకు మహిళలకు దక్కని ఆహ్వానం

పురస్కారం అందుకోవడానికి చిల్లపల్లి నుంచి ఒక్క మహిళకు కూడా ఆహ్వానం లేక పోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో ముందుంచేందుకు కృషి చేసిన తమను అవార్డు తీసుకునేందుకు తీసుకెళ్లకపోవడం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ తాజామాజీ సర్పంచ్ మహిళగా ఉన్నా గ్రూప్ సంఘాల్లోని 335 మంది మహిళా సభ్యులు ఉన్నప్పటికీ ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నిస్తున్నారు.

ప్రోత్సాహక నిధులతో అభివృద్ధి పనులు చేయాలి

మా గ్రామానికి మహిళా మిత్ర పంచాయతీ అవార్డు, రూ.75లక్షల నగదు ప్రోత్సాహం రావడం చాలా ఆనందంగా ఉంది. ఇందులో మా గ్రామ మహిళల కృషి ఎంతో ఉంది. ప్రోత్సాహక నిధులతో గ్రామస్తుల సూచనల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలి. మా ఊళ్లో దేవాలయం లేకపోవడంతో పూజలు చేసుకోవడానికి ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదు. ప్రోత్సాహక నిధులతో దేవాలయాన్ని నిర్మించాలని కోరుతున్నాం.

- చిల్లపల్లి గ్రామపంచాయతీ మహిళలు

నంది రిజర్వాయర్‌లోకి .. ఎల్లంపల్లి నీరు పంపింగ్ ప్రక్రియ మొదలు

- వేంనూర్ పంప్‌హౌస్‌లో 2వ పంప్ ఆన్ చేసిన అధికారులు
- రిజర్వాయర్‌లోకి ఎల్లంపల్లి పైపులైన్ ద్వారా 247 క్యూసెక్కుల చొప్పున పంపింగ్

పైపులైన్ ద్వారా నంది రిజర్వాయర్‌లోకి వస్తున్న ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నీరు

ధర్మారం, జనవరి 16 : మండలంలోని నంది మేడారంలోని నంది రిజర్వాయర్ ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి సాగు నీటి పంపింగ్ ప్రక్రియ షురూ అయింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా 2018లో నిర్మించిన ఈ రిజర్వాయర్ పూర్తిస్తాయి నీటి మట్టం 233 మీటర్లు కాగా, ప్రస్తుతం 225.5 మీటర్లు మట్టానికి పడి పోయింది. దీంతో రిజర్వాయర్ కింద యాసంగి వరి పొలాల సాగు చేయడానికి నీరందించని పరిస్థితి చేరడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో గ్రామ రైతులు ఈ రిజర్వాయర్ నీటి మట్టం అట్టడుగు పడిపోయిన పరిస్థితిపై గ్రామ రైతు లు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో బుధవారం నంది మేడారానికి వచ్చిఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఈఈ స్వామి, డీఈఈ బుచ్చిబాబు, ఏఈ నవీన్, రైతులతో కలిసి రిజర్వాయర్ నీటి మట్టంను పరిశీలించారు. ఈ రిజర్వాయ ర్ పరిస్థితి వివరించడంతో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి సాగు నీటిని విడుదల చేస్తామని, ఆ శాఖ సీఈ సుధాకర్ రెడ్డి ఎమ్మెల్యేకు ఇచ్చిన హామీ మేరకు అధికారులు చర్యలు తీసుకున్నారు. గురువారం ఉదయం పాలకుర్తి మండలం వేంనూరు వద్ద ఉన్న పంప్‌హౌస్‌లో ఉదయం 8:45కు 2వ మోటర్‌ను ఆన్ చేయడంతో 10 గంటలకు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నీరు నంది రిజర్వాయర్‌లోకి పైపులైన్ ద్వారా చేరినట్లు ఆ శాఖ డీఈఈ బుచ్చిబాబు 'నమస్తే తెలంగాణ'కు తెలిపారు. ఆ తర్వాత 8.45 నుంచి మధ్యాహ్న 12:30 గంటల వరదాకా నీటి పంపింగ్ జరిగిన అనంతరం విద్యుత్తు అంతరాయం ఏర్పడంతో నీటి పంపింగ్ నిలిచిపోయింది. తిరిగి సాయంత్రం 6:10 నిమిషాలకు మళ్లీ అదే 2వ పంప్‌ను అధికారులు ఆన్ చేశారు. ఒకే మోటర్ ద్వారా పంపింగ్ చేయడంతో 247 క్యూసెక్కుల చొప్పున నంది రిజర్వాయర్‌లోకి నీరు పంపింగ్ అవుతుంది.

బైక్ అదుపు తప్పి యువకుడి దుర్మరణం

కొత్తూరులో విషాదం

ధర్మారం,జనవరి16: మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన నెరువట్ల సంజయ్ (23) యువకుడు బైక్ అదుపు తప్పి రోడ్డు ప్రమాదానికి గురై మరణించాడు. ఈ సంఘటన బుధవారం రాత్రి జరిగింది. ఈ సంఘటనతో గ్రామంలో విషాదం ఏర్పడింది. స్థానిక ఎస్ఐ లక్ష్మణ్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరు గ్రామానికి చెందిన నెరువట్ల సుజాత-రాజయ్య దంపతులకు కూతురు అంజలి, కుమారుడు సంజయ్ సంతానం. వారి కూతురు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండగా, కొడుకు సంజయ్ ఐటీఐ పూర్తి చేశాడు. అనంతరం సంజయ్ కొన్ని నెలల పాటు హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేసి, తిరిగి స్వగ్రామం వచ్చి ప్రస్తుతం ఖాళీగానే ఉంటున్నాడు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులకు చెప్పి సంజయ్ బుధవారం సాయంత్రం బైక్‌పై ఓపనిపై ధర్మారం మండల కేంద్రానికి వచ్చాడు. తిరిగి రాత్రి సుమారు 10 గంటల సమయంలో అదే బైక్‌పై ధర్మారం నుంచి గ్రామానికి వెళ్తుండగా, కటికెనపల్లి-కొత్తూరు గ్రామాల మధ్య మార్గ మధ్యంలో ఆర్‌అండ్‌బీ రోడ్డుపై కటికెనపల్లి శివారులో బైక్ అదుపు తప్పి ప్రమాదానికి గురికావడంతో దానిపై నుంచి ఎగిరి కింద పడడంతో తలకు బలమైన దెబ్బతగలడంతో సంజయ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంజయ్ రోడ్డుపై మరణించి ఉండడంతో కొత్తూరుకు చెందిన కొందరు హమాలీలు గుర్తు పట్టి మృతుడి కుటుంబానికి సమాచారం ఇవ్వడంతో సంజయ్ మృతదేహాన్ని చూసి అతడి తల్లిదండ్రులు, సోదరి కన్నీరు మున్నీరైనారు. ఒక్కగానొక్క కొడుకువు మాకు కానరాని లోకాలకు ఎల్లితివా మాకు దిక్కెవరు అంటూ తల్లిదండ్రులు రోదించారు. గురువారం సంజయ్ మృత దేహానికి కరీంనగర్‌లోని ప్రభుత్వ ప్రధాన దవాఖానలో పోస్టుమార్టం నిర్వహించారు. కాగా, మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

సంజయ్ (ఫైల్)

బేగంపేట పీహెచ్‌సీ ముగ్గురు సిబ్బంది సస్పెన్షన్

- వైద్యాధికారికి షోకాజ్ నోటీసు జారీ
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

రామగిరి జనవరి 16 : బేగంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు వైద్య సిబ్బందిని సస్పెండ్ చేస్తూ వైద్యాధికారికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం ఉదయం బేగంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి, కలెక్టర్ సిబ్బంది విధులకు గైర్హాజరవడం గమనించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించగా, ఆ సిబ్బంది అనుమతి లేకుండా రోజుల తరబడి విధులకు గైర్హాజరు అయినట్లు గుర్తించిన కలెక్టర్ పలు మార్లు మెమోలు జారీ చేసినప్పటికీ విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ సస్పెండ్ చేశారు. విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అక్కడి నర్సింగ్ స్టాఫ్ ఈ ఉమాదేవి, హెల్త్ సూపర్వైజర్ కే పుష్పవతి, ఎంపీహెచ్‌ఈవో సీతారామయ్యను కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేయగా, వైద్యాధికారి ప్రదీప్‌కుమార్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

ధర్మారంకు ఆర్టీసీ బస్సును యథావిధిగా నడపాలి

ధర్మారం,జనవరి16: పెద్దపల్లి జిల్లా కేంద్రం నుంచి ధర్మారం మండల కేంద్రానికి వయా కుమ్మరికుంట ఆర్టీసీ బస్సును ఇది వరకు నడిపిన మాదిరిగా యథావిధిగా ట్రిప్పులు నడపాలని మండలానికి చెందిన సామాజిక సేవకుడు బత్తిని అనిల్ కుమార్ ఆర్టీసీ కరీంనగర్ ఆర్ఎంకు విజ్ఞప్తి చేశాడు. ఈ మేరకు గురువారం కరీంనగర్‌లో ఆర్ఎంకు వినతి పత్రంను అందజేసినట్లు ఆయన చెప్పారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నాలుగు ట్రిప్పులు నడపాలని అనిల్ కుమార్ ఆర్ఎంకు సమర్పించిన వినతి పత్రంలో కోరారు.

కాంగ్రెస్ సర్కారుపై నేతన్నల పోరుబాట

- 20న కలెక్టరేట్ల ముట్టడి
- 25న భారీ బహిరంగ సమావేశం
- సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటం కొనసాగింపు
- నేత కార్మికుల సంఘం స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో చేనేత సమస్యలు పరిష్కారం కోసం నేత కార్మికులు కాంగ్రెస్ సర్కారుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటం కొనసాగిస్తామని నేత కార్మిక సంఘాల నాయకులు కూరపాటి రమేశ్, వీ శాంతికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 20న జిల్లా కలెక్టరేట్ల ముట్టడించి, ధర్నా తదితర కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దశలవారీగా జరగనున్న పోరాటంలో భాగంగా వచ్చే నెల 25న భారీ బహిరంగ సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు.

చేనేత కార్మికుల డిమాండ్లు

- చేనేత వస్త్ర పరిశ్రమ కార్మికుల కోసం ఉపాధి, సంక్షేమ, అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలి.
- అభివృద్ధి బోర్డులకు రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి.
- ప్రతి కార్మికుడికి రూ.5 లక్షల పెట్టుబడి సాయం అందించాలి.
- కాంగ్రెస్ సర్కారు నిలిపివేసిన త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని తిరిగి కొనసాగించాలి.
- ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలి.
- చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేయాలి.
- చేనేత సహకార సంఘాలు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలి.
- నూలు రంగుల సబ్సిడీ పథకం నగదు బదిలీ కొనసాగించాలి.
- ఇల్లులేని చేనేత కార్మికులకు హౌస్‌తో పాటు వర్క్‌షెడ్ పథకాన్ని పునరుద్ధరించాలి.
- టెస్కో ద్వారా చేనేత సహకార సంఘాల్లో నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేయాలి.
- అందుకోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి.

నిజామాబాద్ బల్దియా ఎదుట ధర్నా చేస్తున్న మెప్మా ఆర్పీలు

వేతనాలు చెల్లించాలని మెప్మా ఆర్పీల ధర్నా

కంఠేశ్వర్, జనవరి 16: వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట మెప్మా ఆర్పీలు ధర్నాకు దిగారు. ఆర్నెల్ల వేతనాలు విడుదల కాగా, ఐదు నెలలవి చెల్లించి, ఇంకో నెల వేతనం నిలిపి వేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఇప్పటిదాకా అన్ని సర్వేల్లో పాల్గొన్నామని, అనారోగ్య కారణాలతో కొంత మంది గైర్హాజరైతే వేతనాలు ఆపడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. దీనిపై మెప్మా పీడీ రాజేందర్‌ను వివరణ కోరగా.. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం నడుచుకుంటున్నామని, సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని వారిని సంజాయిషీ ఇవ్వాలని కోరామని చెప్పారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎజాజ్ ఖాన్

రేషన్‌కార్డు సర్వే అడ్డగింత

- జాబితాలో తమ పేర్లు లేవని గ్రామస్తుల నిరసన
- వెరిఫికేషన్ ప్రక్రియను బహిష్కరించిన తండావాసులు

కుంటాల, జనవరి 16 : నిర్మల్ జిల్లా కుంటాల మండలం దౌనెల్లిలో గురువారం రేషన్ కార్డు సర్వే చేస్తున్న ప్రభుత్వ సిబ్బందిని గ్రామస్తులు అడ్డుకున్నారు. దౌనెల్లి గ్రామ పంచాయతీలో దౌనెల్లి తండా, మహాదేవ తండా అనుబంధ గ్రామాలుగా ఉన్నాయి. ఈ తండాల్లో 1200కు పైగా జనాభా ఉండగా.. 100 మంది రేషన్‌కార్డుల కోసం అర్జీలు సమర్పించారు. దౌనెల్లికి 20, దౌనెల్లి తండాకు 22, గమ్మపూర్ తండాకు 5, మహదేవ్ తండాకు నాలుగు కార్డులు మంజూరయ్యాయి. గురువారం రెవెన్యూ అధికారులు షార్ట్ లిస్టు అయిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేయడానికి వెళ్లారు. 51 మంది లబ్ధిదారుల పేర్లు మాత్రమే వెరిఫికేషన్ లిస్ట్‌లో ఉండడంతో గ్రామస్తులు అధికారులను నిలదీసి, వెరిఫికేషన్ ప్రక్రియను అడ్డుకున్నారు. అర్హులందరికీ కార్డులివ్వకుండా కొందరికే ఎలా ఇస్తారని మండిపడ్డారు. తహసీల్దార్ ఎజాజ్‌ఖాన్ వచ్చి గ్రామస్తులతో మాట్లాడగా వారు అర్జీని సమర్పించారు.

అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం

1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068.

ఫోన్ నం.లు 040-29803086/3186, ఇ-మెయిల్ : ol.hyderabad@mca.gov.in

ఫారం నెం.63

(రూల్ 148(1) మూడండి)

గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో: అమరావతి వద్ద (ప్రారంభ అధికారపరిధి)

కంపెనీల చట్టం, 1956 విషయంలో

మరియు

పయనీర్ అల్లాయ్ కాస్టింగ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో కలదు) విషయంలో

C.P. నం. 171/2011

తమ క్లెయింను నిరూపించుటకు క్రెడిటార్లకు (కార్మికులతో సహా)

నోటీస్ ప్రకటన

పైన తెలిపిన కంపెనీ (లిక్విడేషన్‌లో కలదు) యొక్క క్రెడిటార్లకు (కార్మికులతో సహా) తెలియజేయునదేమనగా కంపెనీల చట్టం, 1956 సెక్షన్ 530 క్రింద ప్రాధాన్యం ఇచ్చుటకు వారి సంబంధిత పేర్లు, చిరునామాలు మరియు డెట్ లేదా క్లెయిం మరియు ఏదేని టైటిల్ వివరాలతో నిర్ణీత ఫారంలో సదరు డెట్ లేదా క్లెయింను నిరూపించు అఫిడవిట్‌తో, 17 ఫిబ్రవరి 2025న లేదా ఆలోగా **అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం, 1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068** వద్ద బట్వాడా లేదా సదరు తేదీలోగా అతనికి చేరువిధంగా అఫీషియల్ లిక్విడేటర్‌కు పోస్ట్ ద్వారా పంపించి పైన తెలిపిన కంపెనీపై వారి సంబంధిత డెట్స్ లేదా క్లెయింలను రుజువులను తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం యొక్క అఫీషియల్ లిక్విడేటర్‌కు దాఖలు చేయవలసిందిగా వారికి తెలియజేయడమైనది. ఎవరేని క్రెడిటార్ పైన తెలిపిన విధంగా పరిమిత కాల వ్యవధిలోగా అతని/ఆమె/వారి అఫిడవిట్ రుజువును దాఖలు చేయుటలో విఫలమైతే అతని/ఆమె/వారి డెట్ రుజువు ముందు లేదా సందర్భాన్ని బట్టి సదరు పంపిణీ నుండి డివిడెండ్ పంపిణీ ప్రయోజనం నుండి మినహాయించబడును.

అఫీషియల్ లిక్విడేటర్ నుండి వ్రాతపూర్వకంగా నోటీస్ ద్వారా అతని/ఆమె/వారి రుజువును పంపిన ఎవరేని క్రెడిటార్ (కార్మికులతో సహా) స్వయంగా లేదా అతని/ఆమె/వారి అడ్వకేట్ ద్వారా సదరు నోటీస్‌లో తెలిపిన సదరు సమయం మరియు ప్రదేశం వద్ద సదరు డెట్ లేదా క్లెయిం విచారణకు హాజరు కావలెను మరియు అతని/ఆమె/వారి డెట్ లేదా క్లెయింకు అవసరమైన తదుపరి సాక్ష్యాలను దాఖలు చేయవలెను.

తేది: 13 జనవరి 2025

సం/-

(U.K.సాహూ, ICLS)

అఫీషియల్ లిక్విడేటర్,

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం,

హైదరాబాద్

గమనిక: నోటరీ చేయబడిన రూ.20/- నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్‌పై కంపెనీల (కోర్ట్) రూల్స్, 1959 లోని రూల్ 151, 152 మరియు ఇతర వర్తించు రూల్స్ క్రింద మద్దతునిచ్చే డాక్యుమెంట్లతో సహా సందర్భాన్ని బట్టి ఫారం నెం.66 లేదా ఫారం నెం.67లో క్లెయింను దాఖలు చేయవలెను.

మూడు యూనివర్సిటీల పీహెచ్‌డీ కోర్సులపై యూజీసీ నిషేధం

న్యూఢిల్లీ, జనవరి 16: ప్రమాణాలకు అనుగుణంగా లేని పీహెచ్‌డీ డిగ్రీల కోర్సులను నిర్వహిస్తున్న రాజస్థాన్‌లోని మూడు విశ్వవిద్యాలయాలపై యూజీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయా యూనివర్సిటీల పీహెచ్‌డీ డిగ్రీల ప్రోగ్రాములపై అయిదేండ్లపాటు నిషేధం విధించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే తమ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని తెలిపింది. చురులోని ఓపీజేఎస్, అల్వార్‌లోని సన్‌రైజ్, ఝున్‌ఝునూలోని సింఘానియా యూనివర్సిటీలు ఆఫర్ చేసే పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌లో చేరొద్దని.. అవి చెల్లవని హెచ్చరించింది.

90 కోట్లు దాటనున్న ఇంటర్నెట్ యూజర్లు

న్యూఢిల్లీ: ఇంటర్నెట్ యూజర్ల సంఖ్య 2025లో 90 కోట్లు దాటే అవకాశం ఉందని 'ఇంటర్నెట్ ఇన్ ఇండియా రిపోర్ట్, 2024' అంచనా వేసింది. 2024లో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 88.6 కోట్లకు పెరిగింది. డిజిటల్ కంటెంట్ కోసం ఇండిక్ భాషల వినియోగం వృద్ధి చెందడంతో ఇంటర్నెట్ యూజర్లు 90 కోట్లు దాటిపోయే అవకాశం ఉందని అంచనావేసింది. ఇంటర్నెట్ యూజర్లలో 55 శాతం గ్రామీణ ప్రాంతాలవారే. వీరి సంఖ్య 48.8 కోట్లు.

కుంభమేళాపై స్టీవ్ జాబ్స్ లేఖకు రికార్డు ధర

న్యూఢిల్లీ: 'యాపిల్' సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ పందొమ్మిదేళ్ల వయసులో కుంభమేళాపై రాసిన లేఖ వేలంలో రూ.4.32 కోట్లు పలికింది. భారతలో ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే కుంభ మేళాకు తాను వెళ్లాలనుకుంటున్నానని దీనిలో రాశారు. 'శాంతి స్టీవ్ జాబ్స్' అని సంతకం చేశారు. స్టీవ్ అప్పట్లో ఉత్తరాఖండ్‌లోని నీమ్ కరోలీబాబా ఆశ్రమంలో ఏడు నెలలు గడిపారు. ఇంటికి వెళ్లిన తర్వాత, 'నేను గుండు చేయించుకున్నాను. భారతీయ కాటన్ వస్త్రాలను ధరించాను. చర్మం చాకొలెట్ బ్రౌన్-రెడ్ రంగులోకి మారింది' అని రాశారు. జాబ్స్ మరణించినప్పటికీ, ఆయన సతీమణి లారెన్ మహా కుంభ మేళాకు హాజరయ్యారు. ఆమె పేరును 'కమల'గా మార్చుకున్నారు. స్వామి కైలాసానంద గిరి వద్ద ఆధ్యాత్మిక సాధన చేస్తున్నారు.

RELOADED VERSION FROM TODAY IN THEATRES

మల్టిప్లెక్స్ టికెట్ ధర : 295/- 150/-, 350/- 200/-

సింగిల్ స్క్రీన్స్ టికెట్ ధర : 112/-, 90/-, 55/-,

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.00,2.00,6.00,10.00

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విమల్ 70 - బాలానగర్ 8.00AM 64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.45

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
మీరజ్ సినిమాస్ - చందానగర్
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
మోవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట్
PVR గలేరియా - పంజాగుట్ట
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
మోవీటైమ్ స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
మోవీటైమ్ యస్ఎల్‌టి - గచ్చిబౌలి
PVR పివిఆర్ - మూసారంబాగ్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
AMB ఎఎంఆర్ - మౌలాలి
TIVOLI టివోలి - సికింద్రాబాద్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

పివిఆర్‌యస్2 - వరంగల్
వెంకటేశ్వర - మంచిర్యాల
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
కెపియస్ (అదిత్య) - ఖమ్మం 11.00AM
కమల 70 ఎ/సి - బైంసా
సియస్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
శాంతి 70 ఎ/సి - మరిపెడ
వెంకటేశ్వర - కరీంనగర్ 11.00AM
రంగ ఎ/సి - కోదాడ
పివిఆర్ వేణు - నిజామాబాద్
దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి

హిందీ వెర్షన్

మంత్రామాల్ - అత్తాపూర్
ఎం.పి.మాల్ - కాచిగూడ
సుధ - శాలిబండ
ఐనాక్స్ - బంజారాహిల్స్
సత్వనెక్లిస్ మాల్ ఎ/సి - కవాడిగూడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP